709) దేవగాంధారి

ప|| ఆహా నమో నమో ఆదిపురుష నీకు | ఈహల నెంతవాడను ఎట్టుగాచితివి ||

చ|| లోకాలోకములు లోన నించుకొన్న నీవు | ఈకడ నా యాత్మలోన నెట్టణగితివి |
ఆకడ వేదములకు నగోచరమైన నీవు | వాక్కుచే నీ నామముల వడి నెట్టణగితివి ||

చ|| అన్నిటా బ్రహ్మాదుల యజ్ఞ భోక్తవైన నీవు | అన్న పానాదు లివి యెట్టారగించితివి |
సన్నుతి పూర్ణుడవై జనియించిన నీవు | వున్నతి నా పుట్టుగలో వొకచో నెట్టుంటివి ||

****************************************************************************************************



****************************************************************************************************

చ|| దేవతలచే పూజ తివిరి గొనిన నీవు | ఈవల నాచే పూజ ఎట్టుగొంటివి |
శ్రీ వేంకటాద్రి మీద సిరితో గూడిన నీవు | ఈ వీధి మా యింట ఇపుడెట్టు నిలిచితివి ||